www.ninadam.co.in

# నినాదం


నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 10 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

# పైనంపల్లి పాఠశాలలో నాసిరకంగా పనులు




- కాంట్రాక్టుపై చర్యలు తీసుకోవాలి: తల్లిదండ్రులు విద్యార్థులు
- ఆరు నెలలు తిరగక ముందుకే నెర్రెలు బారిన పనులు



**పాలేరు మార్చి 9(నినాదం న్యూస్):** గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన మన ఊరు మనబడి అనే కార్యక్రమాన్ని తీసుకొని పాఠశాలలను డెవలప్ చేయడం కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే,ఇదే అదునుగా చూసిన కాంట్రాక్టర్ నేలకొండపల్లి మండలం పైనంపల్లి పాఠశాలలో జరిగిన పనుల్లో కాంట్రాక్టర్ అక్రమంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా 20 లక్షల రూపాయలు పనులు చేసినారు. పాఠశాలలో వివిధ రకాల చేపట్టిన పనుల్లో నాణ్యత లేదని గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

2లో

# నిధుల సాధన కోసం రాజ్ ఠాకూర్ తపన భేష్

- ప్రభుత్వ సలహాదారులు హర్కార
- చెప్పింది నేనే అయినా ఒప్పించింది వేణన్నే
- గెలిచిన తొంబైరోజుల్లోనే వంద కోట్లకు పైగా నిధులు
- రామగుండం అభివృద్ధే అంతిమ లక్ష్యం
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని మార్చి 9 (నినాదం న్యూస్):** యువకుడు,సమర్థుడైన రాజ్ ఠాకూర్ నియోజకవర్గ నిధులకోసం పడే తపన అభినందనీయమని,తనకు ఎల్లవేళలా తన సహకారముంటుందని, సొంత ప్రాంతమైన రామ గుండం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు అన్నారు. ప్రభుత్వ సలహాదారులుగా ఎన్నికై తొలిసారి వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఏర్పాటుచేసిన ఆత్మీయసమ్మేళనానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరయ్యారు.శనివారం రామగుండం పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రసంగించారు. విలేజ్ రామగుండం ముద్దుబిడ్డ హర్కార వేణుగోపాల రావుకు తాను చదువుకున్న రోజుల నుండే మంచి రాజకీయ నాయకులుగా గుర్తింపు ఉందని, వారి రాజకీయ ప్రస్థానాన్ని ఎన్నో పర్యాయాలు తాను దగ్గరుండి చూశానని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గుర్తుచేసుకున్నారు. తాను రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం సెక్రటేరియట్లో నిధులు కావాలని సీఎం కి చెప్పానని తెలిపారు. తన తాపత్రయాన్ని గమనించిన అన్న హర్కార వేణుగోపాల్ రావు దగ్గరుండి మరీ సీఎంతో మాట్లాడి తన అభ్యర్థనను సమర్థించినట్లు చెప్పారు. తాను రామగుండానికి సాధించిన నిధుల ఘనతలో



హర్కార వేణుగోపాల్ రావు ప్రత్యేక చొరవ ఉందని ఎమ్మెల్యే అన్నారు. అంతకు ముందు బి పవర్ హౌస్ గడ్డనుండి బైక్ ర్యాలీతో హర్కారకు రాజ్ ఠాకూర్ ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఐఐఎన్టీయుసి జాతీయ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్, రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి,కొలిపాక సుజాత,పాతపెల్లి ఎల్లయ్య,ఉరిమెట్ల రాయ లింగు, కార్పొరేటర్లు గనుముకుల మహాలక్ష్మి తిరుపతి, దాతు శ్రీనివాస్, ఏగోలపు రమాదేవి శ్రీనివాస్, నీలం పద్మ గణేష్, కల్వల శిరీష సంజీవ్, ఇంజపురి పులెందర్,దొంత శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, మేకల సదానందం,కొమ్ము వేణు, పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, జెట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక ఎమ్మార్వో సస్పెండ్‌తో...

# అవినీతి అధికారుల్లో మొదలైన అలజడి

4లో




- గతంలో పనిచేసిన అధికారులపై ఫిర్యాదుకు రంగం సిద్ధం
- అప్పటి నాయకుల అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన అధికారులు
- కోట్లకు పడగలెత్తిన ప్రజా ప్రతినిధులు
- అధికారులు విచారణ జరిపితే మరిన్ని నిజాలు బయటకి..

**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)** హుజురాబాద్ నియోజకవర్గం లో కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని అప్పటి ప్రజా ప్రతినిధులు కొంతమంది అధికారుల తో కుమ్మక్కై కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను కాజేసి కోట్లకు పడిగెత్తినట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రభుత్వ భూములతో పాటు కొంతమంది ప్రైవేటు వ్యక్తుల భూములను కూడా దౌర్జన్యంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని బినామీ పేర్ల మీద ఆస్తులు కూడా పెట్టుకున్న నాయకులకు వారికి సహకరించిన అధికారులకు కరీంనగర్ సిపి వద్దకు బాధితులు ఫిర్యాదు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

4లో

## నకిలీ సర్టిఫికేట్ల

# ముఠా గుట్టు రట్టు



3లో

## ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి



**మునగాల,మార్చి9 (నినాదం న్యూస్):** మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని సుందరయ్య స్మారక భవ నం నందు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థి తుల వలన నీరు లేక పోవడంతో నాగార్జునసాగర్, ఎస్.ఆర్.ఎస్ .పి కాలవలో నీళ్లు విడుదల చేయకపోవడంతో పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ 20000/- లు నష్టపరిహారం ఇచ్చి మండలాన్ని కరువు మండలంగా ప్రకటిం చాలని, అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి ప్రజా పాలనలో ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు దారులకి సబ్సిడీ వర్తించేలాగా మండలానికి వచ్చి ఎండిఓ ఆఫీస్ లో దరఖాస్తులు పెట్టుకోవడానికి వచ్చిన వారు ఇబ్బంది పడుతున్నారు కనుక గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తులు వెంటనే స్వీకరించే విధంగా ఏర్పాటు చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చ%శి%దా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, స్టాలిన్ రెడ్డి, జ్యోతి,వెంకటాద్రి, బొల్ల కృష్ణారెడ్డి, మంగయ్య, రామకృష్ణారెడ్డి, అనంతు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ఏజెంట్లపై మునగాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**మునగాల,మార్చి 9(నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో ఇండ్ల స్థలాల(ప్లాట్స్) పేరుతో, ఎటువంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మునగాల మండల కేంద్రానికి చెందిన రాయల కృష్ణ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కి ఫిర్యాదు చేశారు. అనంతరం కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ... మునగాల మండల కేంద్రంలో సర్వేనెంబర్ 494,495/1 లలో లేఔట్ పర్మిషన్, ఎటువంటి గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇంటి స్థలాలు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల ప్రభుత్వానికి, మునగాల గ్రామపంచాయతీకి,, ప్రజలను మోసం చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ మధ్యవర్తులు అమాయక ప్రజలను, అనుమతులు లేని ఇంటి స్థలాలను అమ్మే సుమారు మూడు కోట్ల రూపాయల లావాదేవీలతోపాటు గవర్నమెంట్ టాక్స్, జిపి లేఅవుట్, రిజిస్ట్రేషన్ ల శాఖను భారీ మొత్తంలో మోసం చేశారని ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించి మోసానికి పాల్పడ్డ మునగాల గ్రామానికి చెందిన తొగరు సీతారాములు, తాడువాయి గ్రామానికి చెందిన కొలిశెట్టి బుచ్చి పాపయ్య(వైస్ ఎంపీపీ)ఓ. మధుసూదన్ రావు లపై కేసులు నమోదు చేయడంతో పాటు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## నాని లోచనాలు ఆవిష్కరణ



**మహేశ్వరం, మార్చి 9 (నినాదం న్యూస్):** గడ్డం సులోచన రచించిన 'నానీ లోచనాలు' ఆవిష్కరణ సభ శనివారం రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబా ద్‌లో జరుగుతుంది.ప్రముఖ కవి డాక్టర్. ఎన్. గోపి ఆవిష్కరిస్తారు. ఆచార్య సూర్యా ధనంజయ్ అధ్యక్షత వహిస్తారు. డాక్టర్. ఉదారి నారాయణ (ఆదిలాబాద్) కృతిని స్వీకరిస్తారు.కుడికాల వంశీధర్, డాక్టర్.ఆదినారాయణ ఆత్మీయ అతి థులుగా పాల్గొంటారు. కార్యక్ర మంలో స్థానికులు పెద్దలు నాయకులు అభిమానులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పైనంపల్లి పాఠశాలలో నాసిరకంగా పనులు

- కాంట్రాక్టుపై చర్యలు తీసుకోవాలి: తల్లిదండ్రులు విద్యార్థులు
- ఆరు నెలలు తిరగక ముందుకే నెర్రెలు బారిన పనులు





**పాలేరు మార్చి 9(నినాదం న్యూస్):** గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన మన ఊరు మనబడి అనే కార్యక్రమాన్ని తీసుకొని పాఠశాలలను డెవలప్ చేయడం కోసం అప్పటి తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే,ఇదే అదునుగా చూసిన కాంట్రాక్టర్ నేలకొండపల్లి మండలం పైనంపల్లి పాఠశాలలో జరిగిన పనుల్లో కాంట్రాక్టర్ అక్రమంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా 20 లక్షల రూపాయలు పనులు చేసినారు. పాఠశాలలో వివిధ రకాల చేపట్టిన పనుల్లో నాణ్యత లేదని గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అప్పటి ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆశీస్సులతో కాంట్రాక్టు పొందిన వ్యక్తి పనులు నాసిరకంగా చేశాడు. పట్టుమని ఆరు నెలలు తిరగకముందుకే నీళ్ల ట్యాపులతో పాటు పైపులు కూడా పగిలిపోయి నాయి. పాఠశాల అంతా బురద మయంగా మారిపోయిందని అధికారులు కూడా కాంట్రాక్టర్ కు వంతపాడటంతో 20 లక్షల రూపాయల పనులను ఇష్టారాజ్యంగా చేసాడని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని ప్రభుత్వ సొమ్మును రికవరీ చెయ్యాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.





## వినయ్ రెడ్డిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే

**ఆర్మూర్, మార్చ్ 9 (నినాదం న్యూస్):** ఆర్మూర్:ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,శనివారం పరామర్శించారు.వినయ్ కుమార్, నానమ్మ గంగవ్వ ఇటీవల మరణించడంతో ఆర్మూర్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. అంతకు ముందు గంగవ్వ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,గడుగు గంగాధర్,నరాల రత్నాకర్,మాజి నిజం సాగర్ కెనాల్ చైర్మన్ మిర్దపల్లి సాయి రెడ్డి, ఫతేపూర్ శ్రవణ్ రెడ్డి,జీటిపిఎల్ ప్రకాశ్ రెడ్డి ,ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను భాయ్ ,కౌన్సిలర్లు అయ్యప్ప శ్రీనివాస్,ఖందేశ్ శ్రీనివాస్,రవి గౌడ్ ,కాశిరం,ఆకుల రాము ,ఫయాజ్,అతిక్,రహమాన్,ఆర్మూర్ పట్టణ మండల అధ్యక్షుల సాయి బాబా గౌడ్,చిన్న రెడ్డి,ఆలూర్ మండల అధ్యక్షులు ముక్కెర విజయ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇస్సాపల్లి జీవన్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గలౌటీ కబాబ్



కావలసిన పదార్థాలు:
ఉడికించిన రాజ్మా - కప్పు, జీడిపప్పు - పది, కొత్తిమీర - రెండు స్పూన్లు, కుంకుమపువ్వు - 3 కాడలు (కొద్ది నీటిలో నానబెట్టాలి), యాలకులు - రెండు, అల్లం వెల్లుల్లి పేస్టు, గరం మసాలా, రోజ్ వాటర్, నెయ్యి - స్పూను చొప్పున, శనగ పిండి - పావు కప్పు, నూనె, ఉప్పు - తగినంత.

తయారుచేసే విధానం:
జీడిపప్పు కొద్దిసేపు నానబెట్టాలి. ఉల్లి వేగించాలి. తర్వాత జీడిపప్పు, ఉల్లి, పచ్చిమిర్చి, యాలకులు, కొత్తిమీర, కుంకుమ పువ్వు నీటిని కలిపి పేస్టు చేసుకోవాలి. ఇందులో రుబ్బిన రాజ్మా, మిగిలిన పదార్థాలు వేసి ముద్దగా చేసుకోవాలి. కొద్ది కొద్ది మిశ్రమం తీసుకుని కబాబ్‌లుగా చేత్తో ఒత్తి నూనె రాసిన పెనంపై రెండువైపులా దోరగా కాల్చుకోవాలి.

పానీ పకోడా
కావలసిన పదార్థాలు: శనగ పిండి- రెండు కప్పులు, కొత్తిమీర తరుగు-కప్పున్నర, ఉల్లి- అర కప్పు, పచ్చి మిర్చి - రెండు, పుదీనా - అర కప్పు, అల్లం - చిన్న ముక్క చింతపండు రసం - చిన్న కప్పు, చాట్ మసాలా - స్పూను, జీలకర్ర పొడి - అర స్పూను, కారం - స్పూను, ఆమ్‌చూర్ - స్పూను, ఇంగువ - చిటికెడు, పసుపు - పావు టీ స్పూను, చల్లని నీళ్లు - అయిదు కప్పులు, ఉప్పు - తగినంత, నిమ్మకాయ - సగం.
తయారుచేసే విధానం: కొత్తిమీర, పుదీనా, అల్లం, పచ్చి మిర్చి కలిపి కొద్ది నీటితో పేస్టులా చేసుకోవాలి. ఈ గ్రీన్ చట్నీ గిన్నెలోకి తీసుకోవాలి. చింతపండు రసం, చాట్ మసాలా, జీలకర్ర పొడి, కారం, ఆమ్‌చూర్, ఇంగువ, ఉప్పు వేసి బాగా కలపాలి. 5 కప్పుల చల్లనీరు కూడా జతచేయాలి. ఇందులోనే రెండు స్పూన్ల కొత్తిమీర, రెండు స్పూన్ల పుదీనా, పావు కప్పు ఉల్లి వేసి నిమ్మరసం పిండితే థీకా పానీ సిద్ధం. పకోడా చేసే పద్ధతి : పెద్ద గిన్నెలో శనగ పిండి, కారం, పసుపు, ఉప్పు, ఇంగువ, బేకింగ్ సోడా, మిగతా ఉల్లి, కొత్తిమీర వేసి జారుగా కలుపుకో వాలి. ఈ మిశ్రమాన్ని పకోడాలుగా వేగించి, నీళ్లలో నిమిషం నానబెట్టి థీకా పానీలో వేయాలి. ఇలా అన్నిటినీ వేస్తే పానీ పకోడా రెడీ.

# నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు

- నలుగురు నిందితుల అరెస్ట్
- పరారీలో మరో ఇద్దరు నిందితులు
- 395 నకిలీ సర్టిఫికెట్లు, మొబైల్ ఫోన్లు, 25 వేల నగదు, 1 ల్యాప్ టాప్ సిపియు, టూ వీలర్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల, మార్చి 9 (నినాదం న్యూస్)**
వివిధ యూనివర్సిటీల పేరిట ఫేక్ సర్టిఫికెట్లు సృష్టిస్తూ విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన కొడిదల మహేష్ అనే వ్యక్తి గల్ఫ్ వెళ్లేందుకు పాస్పోర్ట్ అవసరం ఉండగా, దాని కొరకు అతనికి పదవ తరగతి సర్టిఫికెట్ అవసరమైందని ఎస్పి తెలిపారు. అతను తొమ్మిదవ తరగతి వరకే చదవడం వల్ల మహేష్ తనకు పాస్పోర్ట్ పొందుటకు పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య అలియాస్ చందు కు తెలుపగ అతను తన దగ్గరి బంధువు బత్తినోజు రజిత సర్టిఫికెట్ లను ఇపిస్తుందని అని తెలుసుకొని కొక్కరకని చంద్రయ్య రజితకు ఫోన్ చేయగా, తను నకిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు బదులు రూ. 30,000 ఇవ్వమనగా కొక్కరకని చంద్రయ్య రూ. 28,000 ఇస్తామని చెప్పగా దానికి రజిత అంగీకరించిందని ఎస్పీ తెలిపారు. ఈ క్రమంలో చంద్రయ్య మహేష్ ఆధార్ కార్డు, పూర్తి వివరాలు చంద్రయ్య తన ఫోన్ నెంబర్ ద్వారా రజిత ఫోన్ కి పంపి, చంద్రయ్య రజితకు తన ఫోన్ పే నుండి రజిత ఫోన్ పే అయినకు రూ. 28000 రూపాయలు పంపినట్లు వెల్లడించారు. 27 రోజుల తరువాత రజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్, రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ టెన్త్ సర్టిఫికేట్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మహేష్ ఈ సి ఎన్ ఆర్ పాస్పోర్ట్ కొరకు అప్లై చేసుకోగా,ఎస్బి హెడ్ కానిస్టేబుల్ ఆర్ నర్సింగ రావు పాస్ పోర్ట్ ఎంక్వయిరీ కి వెళ్ళగా ఎంక్వయిరీలో నకిలీ సర్టిఫికేట్ అని తేలిందని అన్నారు. జిల్లా ఎస్పి సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు వివిధ సెక్షన్ లలో దర్మపురి పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరపగా, కామెర అలియాస్ బత్తినోజు రజిత, బత్తినోజు శ్రావణ్ కుమార్ భార్యాభర్తలు ఇద్దరు ప్రైవేట్ జాబ్ చేయడం వలన వచ్చే డబ్బులు వారికి సరిపోక, ఎలాగైనా తొందరగా సులభంగా తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దూరశతో 2020 సంవత్సరంలో "జెస్ట్ డయల్" లో రబీ రాయ్ అనే వ్యక్తి రజితకు పరిచయం అయినట్లు ఎస్పి తెలిపారు. రబీ రాయ్ రజితకు ఫోన్ చేసి, డిగ్రీ చేయకున్న డిగ్రీ సర్టిఫికేట్, అనుకున్న యూనివర్సిటీ నుండి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి ఇస్తానని చెప్పినట్లు ఎస్పీ సంప్రీత్ సింగ్ వివరించారు. ఈ సర్టిఫికేట్ ఒరిజినల్ లాగానే ఉంటుందని, దీనిని ఎవ్వరూ గుర్తు పట్టలేరని, దీనికి రూ. 30,000 రుపాయలు ఖర్చు అవుతుందని, చెప్పగా వీరిద్దరూ సరేనని ఒప్పుకోని అప్పటి నుండి ఏవరైన వ్యక్తులు సర్టిఫికేట్ అవసరం ఉంటె వారి దగ్గర నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్స్ సర్టిఫికేట్ కి 30,000/-, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ కి 30,000, డిగ్రీ సర్టిఫికేట్ కి 40,000, ఇంజనీరింగ్ సర్టిఫికేట్ కి 50 వేల నుండి 60 వేల రూపాయల డబ్బులు తీసుకొని పేరు, వివరాలు, వారికి అవసరమైన డిగ్రీ సర్టిఫికేట్, కోరుకున్న యూనివర్సిటీ నుండి కోరుకున్న సంవత్సరం, ఆ వ్యక్తి ఫోటో వాట్సాఫ్ ద్వారా తెప్పించుకొని వివరాలను పశ్చిమ బెంగాల్ కు చెందిన రబీ రాయ్ అనే వ్యక్తి వాట్సాప్ నెంబర్ కు రజిత వాట్సాఫ్ నెంబర్ నుండి పంపగా లక్ష్మీ రాయ్ డి టి డి సి కొరియర్ ద్వార చెప్పిన అడ్రస్ కి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి కొరియర్ ద్వారా పంపుతాడన్నారు. సర్టిఫికేట్ లు వచ్చిన వెంటనే వీరు తీసుకున్న డబ్బులలో వీరు సగం ఉంచుకొని మిగతా సగం డబ్బులు రబీ రాయ్ తల్లి లక్ష్మీ రాయ్ అకౌంటు కి పంపేవారన్నారు. మూడు సంవత్సరాలలో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్ లు ఇప్పించినట్లు విచారణలో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. వీరు సందర్భాన్ని బట్టి ఒక్కో సర్టిఫికేట్ కి లక్షా ముప్పయి వేల రూపాయల వరకు తీసుకున్నారన్నారు. శనివారం ఉదయం నిందితులను జైన గ్రామం, ధర్మపురి మండలం, రాంనగర్, కరీంనగర్ లో వారి ఇంటి దగ్గర ఉండగా ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్ ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది నిందితులను పట్టుకొని వారి నుండి సామగ్రి, పత్రాలను, నగదు స్వాదీనపర్చుకున్నట్లు తెలిపారు. ఈ నకిలీ సర్టిఫికేట్ లు ఎక్కడెక్కడ వాడారు, ఎంతమందికి ఇచ్చారు అనేది ఇంకా విచారణ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 15.41 లక్షల రూపాయలు రబీ రాయ్ కి రజిత ఫోన్ పే ద్వారా పంపినట్లు తెలిపారు. కరీంనగర్ లోని రాం నగర్ కు చెందిన కామెర అలియాస్ బత్తినోజు రజిత, ఆమె భర్త శ్రవణ్ కుమార్. ధర్మపురి మండలం జైన కు చెందిన కొడిదాల మహేష్ , కొక్కరకని చంద్రయ్య , అరెస్ట్ చేశామని తెలిపారు.

ఈ కేసులో పశ్చిమ బెంగాల్ కు చెందిన రబీ రాయ్, లక్ష్మీ రాయ్ లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారిని పట్టుకొని విచారణ జరిపి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తామని ఎస్పీ వెల్లడించారు. కాగా నిందితులను పట్టుకొని 395 నకిలీ సర్టిఫికేట్లని సీజ్ చేయడంలో చాక చక్యంగా వ్యవహరించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సిఐ రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్ ఐ ఉదయ్ కుమార్, సీసీఎస్ ఎస్ ఐ నరేశ్ కుమార్, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ నర్సింగ రావు , కానిస్టేబుల్ లు నవీన్ కుమార్, రమేష్ వేణు, సిసిఎస్ కానిస్టేబుల్ లు సిబ్బంది రమేష్ , వినోద్ తదితరులను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.

**ఫేక్ సర్టిఫికెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

తప్పుడు మార్గాల ద్వారా సర్టిఫికెట్లు పొంది ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఫేక్ సర్టిఫికెట్ల నిందితులకు సంబంధించి వివరాలను వెల్లడించిన సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏద్దైనా సందర్భంలో విచారణ సాగినప్పుడు వారు ఇచ్చే సర్టిఫికెట్లపై ఫేక్ అని తేలితే క్రిమినల్ కేసులు చిక్కుకుంటారని అన్నారు. ఒక్కోసారి అనేక సమస్యల్లో చిక్కోవాల్సి వస్తుందని అన్నారు.

## మహాశివరాత్రి రుద్రహోమం లో పాల్గొన్న వొడితల ప్రణవ్

- సిరిసేడు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వొడితల
- వొడితల ప్రణవ్ ని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు,రుద్ర హెూమం, రాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రుద్ర హెూమం చేశారు.. అనంతరం ఆలయ అర్చకులు వొడితల ప్రణవ్ కి ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి చిత్రపటాన్ని,తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ సభ్యులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి,ఇంగిలి రామారావు ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్,ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ, మురహరి నరేందర్ రెనుకుంట్ల సారయ్య, జిల్లెల దేవేందర్ రెడ్డి,వేముల సుధాకర్ రెడ్డి, కోడం రజిత–శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి,మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్,మరిగిద్ద మొగిలి,పర్కాల విజయ్,వంగ రామకృష్ణ,,భోగం సాయి కృష్ణ,మురహరి చలపతి, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- కోదాడలో షాది ఖానా ,ఈద్గాల అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు
- అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి ఉత్తం



**కోదాడ, మార్చి 9 (నినాదం న్యూస్)**
సబ్బండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు శనివారం కోదాడ పట్టణంలో ముస్లింల షాదీ ఖానా ఈద్గాల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులపై స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పక్షపాతి అన్నారు గత ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదని విమర్శించారు షాది ఖానా పెద్ద ముస్లిం లకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు మంత్రి ఉత్తమ్ ను ఘనంగా సన్మానించారు . మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ,ఎర్నేని వెంకటరత్నం బాబు,ముత్తవరపు పాండురంగారావు, స్థానిక కౌన్సిలర్ షేక్ మదర్, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం మత పెద్దదలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల్లో మనోధైర్యం కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్

- హుజురాబాద్ ఏసిపి సిహెచ్. శ్రీనివాస్ జీ

**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**
రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో వీణవంక పోలీసు స్టేషన్ ల పరిధిలో గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ వీణవంక మండల కేంద్రాల్లో మరియు చల్లూరు గ్రామంలో నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు మరియు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా



సీ.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఆర్.ఐ. అడ్మిన్ సురేష్, వీణవంక ఎస్సై తోట తిరుపతి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

- బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును కార్యకర్త కుటుంబాలకు అందజేసిన సంజయ్



**జగిత్యాల, మార్చి 9 (నినాదం న్యూస్)**
జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త పుధరి శంకరయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరు అయిన చెక్కు 2లక్షలను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందచేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాదెం రత్నమాల శంకర్,నాయకులు నీరటి గంగారెడ్డి, బి గంగారెడ్డి, గిద్దే శంకర్, ఆరే తిరుపతి, అభి, శ్రీకాంత్, అనిల్ పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపుపై తహసిల్దార్ ఫిర్యాదు

- ప్రభుత్వ పనుల పేరుతో మట్టిని తరలిస్తున్న నిర్మాణ సంస్థ



**భీమదేవరపల్లి, మార్చి 9 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర రెవెన్యూ పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ డెవలప్మెంట్ పేరుతో అడ్డగోలుగా మట్టిని తరలిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆరోపిస్తూ భీమదేవరపల్లి తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల పేరుతో ఏ రకమైన అనుమతులు లేకుండా అడ్డగోలుగా మట్టిని తవ్వుతున్నారని రెండు రోజుల క్రితం రెవెన్యూ ఇన్స్పెక్టర్కు, పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించాలని తెలిపారు. శనివారం రోజు ఇదే విషయమై తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గండు సారయ్య శ్రీరామోజు శ్రీనివాస్ దొంగల వేణు బైరి సదానందం సింగం రాజేందర్ తదితరులు ఉన్నారు.

## హిందూ వాహిని క్రీడా పోటీల విజేతలకు ట్రోఫీలు అందజేత

**కుత్బుల్లాపూర్, మార్చి 9 (నినాదం న్యూస్)**



మహాశివరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా పవిత్ర ఉపవాసాలు ముగించుకొని రాత్రి జాగరణ సమయంలో "హిందూవాహిని" వారు గాజులరామారం డివిజన్ మెకానిగూడలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి టీపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా విజేతలకు ఆయన చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. క్రీడలు శారీరక అభివృద్ధి మానసికోల్లాసానికి ఇంతగానో దోహదపడతాయని ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా తమకిష్టమైన క్రీడల్లో నైపుణ్యం పొందుటకు కావలసిన శిక్షణను పొందాలని సూచించారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పోటీలలో ప్రదర్శించి జాతీయ అంతర్జాతీయ స్థాయి విజేతలుగా నిలవాలని అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని సొంటి రెడ్డి పున్నారెడ్డి వివరించారు.

# వీణవంక ఎమ్మార్వో సస్పెండ్‌తో అవినీతి అధికారుల్లో మొదలైన అలజడి

- గతంలో పనిచేసిన అధికారులపై ఫిర్యాదుకు రంగం సిద్ధం
- అప్పటి నాయకుల అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన అధికారులు
- కోట్లకు పడగలెత్తిన ప్రజా ప్రతినిధులు
- అధికారులు విచారణ జరిపితే మరిన్ని నిజాలు బయటకి..



**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**
హుజూరాబాద్ నియోజకవర్గం లో కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని అప్పటి ప్రజాప్రతినిధులు కొంతమంది అధికారుల తో కుమ్మక్కై కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను కాజేసి కోట్లకు పడిగెత్తినట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. హుజూరాబాద్ నియోజకవర్గం లో ప్రభుత్వ భూములతో పాటు కొంతమంది ప్రైవేటు వ్యక్తుల భూములను కూడా దౌర్జన్యంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని బినామీ పేర్ల మీద ఆస్తులు కూడా పెట్టుకున్న నాయకులకు వారికి సహకరించిన అధికారులకు కరీంనగర్ సిపి వద్దకు బాధితులు ఫిర్యాదు చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే హుజూరాబాద్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ఆధారాలతో సహా కరీంనగర్ ప్రజావాణి తో పాటు కరీంనగర్ సిపి వద్దకు వెళ్లి బాధితులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. అప్పటి నాయకుల అండదండతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి తమకు అనుకూలంగా ఉన్నవారికి అన్ని రకాలుగా సహకరించిన అధికారులకు ఇప్పుడు వెన్నులో వణుకు పుడుతుంది. జిల్లాలో డైనమిక్ ఆఫీసర్లు రావడంతో ప్రజల్లో చైతన్యం పెరిగి న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో బాధితులంతా కరీంనగర్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని జనం విశ్వసించి అధికారుల దగ్గరికి వెళ్లి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం లో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని చెరువులను ప్రభుత్వ గుట్టలను సైతం వదలకుండా భూ కబ్జాలు చేసి రైతుబంధు పొందడమే కాకుండా పేదలకు దక్కాల్సిన భూములను కూడా లాక్కొని అమ్ముకున్న ఘనులు ఉన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా అధికారులు పనిచేయడంతో బాధితులు తనకు న్యాయం జరుగుతుందని ఉన్నతాధికారుల చుట్టూ తిరగడం కనబడుతుంది. అప్పుడు బాధితులు అప్పటి నాయకుల చెక్కు చేతల్లో ఉండి సామాన్యుడి పోతే సమాధానం చెప్పే పరిస్థితుల్లో కూడా అధికారులు లేరు. ప్రతి గవర్నమెంటు ఆఫీసులో చిన్న స్థాయి ఉద్యోగి నుండి పెద్ద స్థాయి ఉద్యోగి వరకు ఎవరికి చేతనైనంత వారు దోచుకొని సామాన్యులకు నరకం చూపెట్టిన అధికారులు ఉన్నారు. ప్రతి ఉద్యోగి చేసిన అవినీతిపై ఆధారాలతో సహా కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు డైనమిక్ ఆఫీసర్ కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ని కలుస్తూ తమకు న్యాయం చేయాలని బాధితుల కోరుకుంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గం నుండి చాలామంది బాధితులు ఉన్నతాధికారులను కలుస్తూ తమకు న్యాయం చేయాలని కలిసినట్లు సమాచారం. త్వరలోనే అవినీతి అధికారుల బండారం బయటపడుతుందని దానితోపాటు కబ్జాలు చేసిన నాయకుల చిట్టాను కూడా అధికారులు బయటపెట్టనున్నట్లు సమాచారం.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరగా అందేలా చూడండి

- భూ నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడండి
- భూసేకరణ పనులు స్పీడప్ చేయండి
- అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- నేషనల్ హైవే రోడ్డు పనులపై సమీక్ష
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్–జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులపై ఆ శాఖ అధికారులు, ఆర్డీవో కే మహేశ్వర్ తో వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రోడ్డు పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ గ్రామాల నుంచి రోడ్డు పనులు సాగుతాయి.. భూ సేకరణ ఎలా సాగుతున్నది.. పరిహార అంశం ఎక్కడ వరకు వచ్చింది.. వంతెనల నిర్మాణం, తదితర విషయాలను వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్– జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా 13 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో భూసేకరణ దాదాపు పూర్తి కావస్తున్నదని చెప్పారు. నిర్వాసితులకు పరిహారం అందించేందుకు అధికారులు భూసర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిర్వాసితులు కోల్పోతున్న వ్యవసాయ భూములు, ఇండ్లు బావులు, చెట్లు, పైపులైన్లు, షెడ్లు అన్నింటి వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క వివరాలు మిస్ కాకుండా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. వారు రోడ్డు నిర్మాణం కోసం భూములను త్యాగం చేస్తున్నారని, మానవతా దృక్పథంతో న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పరిహారం త్వరగా అందించేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిహారం అందించే ప్రక్రియ మే నెలలో పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది కొరత ఉంటే వేరే చోట నుంచి తెప్పించుకొని పనులు స్పీడప్ చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్–జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఎక్కడ ఏ ఇబ్బంది లేకుండా పనులు పూర్తయ్యేలా చూడాలని వారు పేర్కొన్నారు. కరీంనగర్–వరంగల్ నేషనల్ హైవే రోడ్డు పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైవే రోడ్డు నిర్మాణంపై పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల విషయంపై ఎమ్మెల్యే కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే రోడ్స్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, మేనేజర్ నవకాంత్, ఆర్డీవో కే మహేశ్వర్, భూ సేకరణ విభాగం సూపరింటెండెంట్ శ్రీవాణి, అధికారులు పాల్గొన్నారు.

# రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా..?

- పైసలిస్తే ఏ పనైనా చేసే అధికారులు.
- మనిషి లేకున్నా రిజిస్ట్రేషన్ చేసిన ఘనుడు ఈ ఎమ్మార్వో.
- వీణవంక ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి బాగోతం




**జమ్మికుంట, మార్చి 9 (నినాదం న్యూస్)**

పైసలు ఇస్తే చాలు ఏ పనైనా చేస్తాం బాధ్యతగల ఒక అధికారిగా ఉండి ప్రజలకు న్యాయం చేయాల్సిన మేజిస్ట్రేట్ హోదాలో ఉన్న ఒక ఎమ్మార్వో చేసిన అవినీతి బాగోతం అంతా కాదు. వీణవంక ఎమ్మార్వో కార్యాలయంలో చోటు చేసుకున్న ఘటన రెవెన్యూ శాఖలో జరుగుతున్న లోపాలను ఎత్తి చూపుతుంది. అమెరికాలో నివాసం ఉంటున్న వీణవంక మండల కేంద్రానికి చెందిన రామిడి శివప్రియ కు సంబంధించిన భూమిని ఆమెకు తెలియకుండానే మరో వ్యక్తి పేరుపై పట్టా మార్పిడి చేసేందుకు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నడుము బిగించారంటే ఏ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ధరణి లో ఉన్న చిన్న చిన్న వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని కోట్ల విలువ చేసే భూములపై కన్నేసిన భూ కబ్జాదారులు రెవెన్యూ సిబ్బందిని, అధికారులను ప్రలోభాలకు గురిచేస్తూ ఇలాంటి అక్రమ పట్టా మార్పిడికి పాల్పడుతుండడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే....

వీణవంకకు చెందిన శివప్రియ ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటుంది. శివప్రియకు సంబంధించిన భూమిని వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కొంతమంది ప్రయత్నించారు. అయితే ఆమె అందుబాటులో లేనందున ధరణి ద్వారా అక్రమంగా సేల్ డీడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కుట్రకు నడుం బిగించారు. ఇందుకోసం శివప్రియ ఇక్కడ ఉన్నప్పుడు వినియోగించిన మొబైల్ నంబర్ కు వన్ టైం పాస్ వర్డ్ (ఓటీపీ) వస్తుందని గమనించి ఆ నెంబర్ కోసం ఆరా తీశారు. ప్రస్తుతం ఆ నెంబర్ ను ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి వినియోగిస్తున్న విషయం తెలుసుకుని ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టుగా తెలుస్తోంది. ఆ మొబైల్ నంబర్ వినియోగిస్తున్న వ్యక్తి ఆచూకి తెలుసుకొని అతని వద్దకు కొంతమంది వెళ్లగా, ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేసేందుకు వీణవకంలో మరికొంతమంది ఉన్నారు. ధరణిలో డాక్యుమెంట్లులో డాక్యుమెంట్లు అప్ లోడ్ చేయగానే శివప్రియ గతంలో వాడిన మొబైల్ నంబర్ వినియోగిస్తున్న అతనికి ఓటీపీ రాగానే ఆ నెంబర్ ను వీణవంకకు షేర్ చేశారు. దీంతో ఆన్ లైన్ ప్రాసెస్ అంతా కంప్లీట్ చేసినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం సదరు భూమికి బహిరంగ మార్కెట్ లో కోట్లలో ధర పలుకుతుండడంతో అమెరికాలో ఉన్న శివప్రియకు సంబంధం లేకుండానే భూ పట్టా మార్పిడి జరిగినట్టు స్పష్టం అవుతుంది.

**అక్రమ రిజిస్ట్రేషన్ పై తాహసీల్దార్ వింత ఫిర్యాదు...**

ధరణీ ఆపరేటర్ పై నమ్మకం ఉంచి తాను రిజిస్ట్రేషన్ అప్రూవల్ ఇచ్చానని తహసీల్దార్ తిరుమల్ రావు మార్చి 6న వీణవంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను 2023 అసెంబ్లీ ఎన్నికల డ్యూటీలో ఉన్నానని ఆర్డీఓ కార్యాలయంలో ఉన్న తనకు ఆపరేటర్ అరుణ్ చౌదరి ఫోన్ చేయడంతో అప్రూవల్ ఇచ్చానంటున్నారు. ప్రత్యక్ష్యంగా తహసీల్దార్ కార్యాలయంలో లేనప్పుడు వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అప్రూవల్ చేసేంత అవసరం ఏమి వచ్చిందో ఆ అధికారికే తెలియాలి...? ఎలక్షన్ కమిషన్ వేసిన విధుల్లో ఉన్నప్పుడు తిరుమత్ రావు కు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన ధరణీ ఆపరేటర్ ఫోన్ చేయగానే ఎలా అప్రూవల్ ఇస్తారన్నదే అంతు చిక్కని ప్రశ్నగా మారింది. పట్టదారు, కొనుగోలు దారుతో పాటు సాక్షులను ప్రత్యక్ష్యంగా చూడకుండా, రెవెన్యూ రికార్డులను సైతం పరిశీలించకుండా అసలు తహసీల్దార్ కార్యాలయంలో లేకుండానే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎలా పూర్తి చేస్తారన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఎంప్లాయ్ మాటలను విశ్వసించానని తహసీల్దార్ చెప్తున్న తీరు కూడా విస్మయానికి గురి చేస్తోంది. వీణవంక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తహసీల్దార్ పేర్కొన్న వివరాలను చూస్తుంటే తహసీల్దార్ బాధ్యతరాహిత్యంగా వ్యవహరించారన్న విషయం స్పష్టంగా అర్థమవుతోందని అధికారులు గుర్తించినట్టుగా సమాచారం. గత ఏడాది నవంబర్ లో అప్రూవల్ చేస్తే ఇప్పుడు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. ప్రధానంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన స్లాట్ బుక్ చేసినప్పుడే రిజిస్ట్రేషన్ అప్రూవల్ ఇవ్వాల్సిన నిబంధన కూడా లేదని తెలుస్తోంది. తహసీల్దార్లు ఇతర పనుల్లో బిజీగా ఉన్నట్టయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియను వాయిదా వేసే అధికారం కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది. అలాంటప్పుడు ఈ రిజిస్ట్రేషన్ విషయంలో ఎందుకు ఉదారంగా వ్యవహరించారన్నదే చూస్తుంటే భారీ మొత్తంలోనే డబ్బులు చేతులు మారాయి అనేది స్పష్టంగా అర్థమవుతుంది.

**తాహసీల్దార్ ను సస్పెన్షన్ చేసిన జిల్లా కలెక్టర్...**

భూమి అక్రమ రిజిస్ట్రేషన్ విషయంలో వెలుగులోకి వచ్చిన పలు అంశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తహసీల్దార్ తిరుమల్ రావుకు సస్పెన్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అతనిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది.

**భూ అక్రమ రిజిస్ట్రేషన్ వెనుక పలువురి హస్తం ఉన్నట్లు ప్రచారం...**

వీణవంకకు చెందిన శివప్రియకు సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్ విషయంలో పలువురి హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ వ్యవహారం వెనక మండలానికి చెందిన కొంతమంది ములాఖత్ అయి డాక్యుమెంట్లను క్రియేట్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను కానిచ్చేసినట్టుగా తెలుస్తోంది. ధరణీలో ఈజీగా అప్రూవల్ చేయించుకోవచ్చన్న ధీమాతోనే సిండికేట్ గా మారిన కొంతమంది ఈ వ్యవహారాన్ని చాకచక్యంగా చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ కథ అడ్డం తిరగడంతో అక్రమ భూ బాగోతం మొత్తం వెలుగులోకి వచ్చింది. తాహసీల్దార్ తిరుమల్ రావు ఇప్పటివరకు చేసిన భూ రిజిస్ట్రేషన్ లపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తే మరిన్ని ఆసక్తిని రేకెత్తించే విషయాలు వెలుగు చూపే అవకాశం ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# శోభాయమానంగా శ్రీకేతకి సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- భక్తిశ్రద్ధలతో లింగోద్భవ మహాన్యాసం
- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 9 (నినాదం న్యూస్)**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో కదా శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో కేతకి సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శోభాయమానంగా నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని భక్తులే కాకుండా జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. ఆలయ పురోహితులు నాగరాజు



స్వామి, శివ స్వాములు కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరంభక్తుల కుఅన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి అభిషేకం నిర్వహించి అలంకరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులకు అనుమతినిచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామివారి దర్శించుకున్నారు.

## మధ్యప్రదేశ్ సెక్రటేరియట్‌లో భారీ అగ్నిప్రమాదం

**భోపాల్, మార్చి 9 (నినాదం న్యూస్)**

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని రాష్ట్ర సచివాలయం, వల్లభ్ భవన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భోపాల్ లో ఉన్న సెక్రటేరియట్ లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మూడో అంతస్తులో మంటలు చెలరేగి పొగలు రావడం గుర్తించిన పారిశుధ్య కార్మికులు వెంటనే అధికారులకు సమాచారమిచ్చారు.అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన అక్కడికి చేరుకుని., 20 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని తెలిపారు. కాగా.. మూడో అంతస్తులో ఉంచిన కీలకమైన డాక్యుమెంట్లు కాలిపోయినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అధికారులు ఆరా తీస్తున్నారు.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే సోనియాగాంధీ లక్ష్యం

- కాంగ్రెస్ పేదలకు చేసిందేం లేదు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపణ

**పాట్నా, మార్చి 9 (నినాదం న్యూస్)**

కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు తమ కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేశారని, పేదల కోసం ఏం చేసింది లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆరోపించారు. పాట్నాలోని పాలిగంజ్ ప్రాంతంలో జరిగిన ఓబీసీ మోర్చా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. పేదలకు మేలు చేసింది కేవలం ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకున్నారని, వెనకబడిన ప్రజల పేరుతో లాలూ ప్రసాద్ యాదవ్ కూడా తన కుటుంబం కోసమే జీవితమంతా జీవించారని ఆరోపించారు. సోనియా గాంధీ ఏకైక లక్ష్యం తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే అని అన్నారు.పేదల నుంచి భూములు లాక్కున్న వారిపై ప్రభుత్వం త్వరలో కమిటీ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెనకబడిన వర్గాల, పేదల భూములను లాలూ ప్రసాద్ లాక్కున్నాడని, బీహార్‌లో మళ్లీ డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిందని ల్యాండ్ మాఫియాపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ ఎక్కువ కాలం అధికారంలో ఉన్నప్పటికీ సీనియర్ నేత కర్పూరీ ఠాకూర్‌కి తగిన గౌరవం ఇవ్వలేదని షా విమర్శించారు. ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది ప్రధాని మోదీ అని చెప్పారు.

## కులాంతర వివాహం చేసుకుందని సోదరి భర్త దారుణహత్య

**బిజ్నోర్, మార్చి 9 (నినాదం న్యూస్)**

సోదరి కులాంతర వివాహం చేసుకుందని పగ పెంచుకున్న వ్యక్తి, ఆమె భర్తను కాల్చి చంపాడు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని బిజ్నోర్‌లో చోటు చేసుకుంది.ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. బిజ్నోర్‌లోని చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీరాపూర్ ఖాదర్ గ్రామంలో నిన్న రాత్రి హత్య జరిగింది. బాధితుడిని చాంద్‌పూర్‌లో నివాసం ఉంటున్న బ్రజేష్ సింగ్‌గా గుర్తించారు.బ్రజేష్ సింగ్ అదే గ్రామానికి చెందిన దివ్యని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహాన్ని దివ్య కుటుంబం అంగీకరించలేదు. దీంతో ఇద్దరు పారిపోయారు. బ్రజేష్‌తో దివ్య సోదరుడు లవ్‌సిత్ స్నేహంగా ఉండేవాడు. అయితే, తన సోదరిని వివాహం చేసుకోవడంతో అతనిపై పగ పెంచుకున్నాడు. దివ్య కుటుంబం జనవరి 5, 2023న చాంద్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై కేసు కూడా నమోదు చేసింది. పెళ్లి తర్వాత చాలా నెలలుగా గ్రామానికి దూరంగా ఉన్న ఈ జంట, ఇటీవల తిరిగి గ్రామానికి వచ్చింది. శుక్రవారం రాత్రి బ్రజేష్ ఒంటరిగా కనిపించడంతో లవ్‌సిత్, అతని సహచరులు అతడిని కాల్చి చంపారు. బ్రజేష్ షెడ్యూల్ట్ కులానికి చెందిన వాడు కాగా, దివ్య ఓ సైనీ అని, ఇరువురు ఏడాది క్రితం వివాహం చేసుకున్నారని, దీంతో ఇరు కుటుంబాల మధ్య ఉద్రిక్తత పెరిగిందని ఎస్పీ నీరజ్ కుమార్ జాదౌన్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు లవ్‌సిత్‌ని అరెస్ట్ చేయగా, అతని సహచరుల కోసం గాలిస్తున్నారు.